వెలమ సమాచార్
శ్రీ వెలమ విజయం
BG Naidu
సమైఖ్య వెలమల సర్వ సమాచార వేదిక Visit: www.velamasamachar.com / Call : 9246670571, 92980 52443



## వెండితెరపై వెలమజాతి వైభవం
## విలక్షణ నటుడు, నట కిరీటి

# కళా ప్రపూర్ణ కీ॥శే॥ రావు గోపాలరావు


**ఆగస్టు 13** వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం

**పురుషులందు పుణ్య పురుషులు వేరయ... నటులందు గొప్ప నటులు వేరయ...నటులు ఎంతమంది ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో గొప్ప నట కిరీటిగా పేరుగాంచిన రావు గోపాలరావు గూర్చి వేరే చెప్పనక్కర్లేదు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాల్లోనే కాకుండా తమిళనాడు, కన్నడ తెరలపై తన నటనతో....యాసతో...భాషతో ఉర్రూతులూగించిన మహా నటుడు శ్రీ రావు గోపాలరావు గారి క్లుప్తంగా..**

ఆనాడు ఏ సినిమాలో అయినా శ్రీ రావుగోపాలరావు గారు లేనిదే సినిమాకి పరిపూర్ణత వుండదని భావించి ఇంచుమించు ఎన్టీ రామారావు, కృష్ణ, శోభన్‌బాబు మొదలగు పెద్దనటులందరి సరసన విలన్ పాత్రను, ఓ మంచి తండ్రి పాత్రను వేసి ఓ గౌరవాన్ని సంపాదించుకున్నారు. ఈ విలక్షణ నటుడు వెలమజాతిలో జన్మించడం జాతి యావత్‌కు గర్వకారణం. జాతి ప్రతిష్టను దక్షిణ, ఉత్తర భారతదేశాల్లో వ్యాపింపజేసిన మహా నటశీలి.. నట సార్వభౌముడు, నట కిరీటి కీ॥శే॥ శ్రీ రావుగోపాలరావు. తన నటనతో సినిమాలను ఉర్రూతలూగించి జనాల హృదయాలను... మనసులను దోచుకున్న మహా నటుడు రావు గోపాలరావు. మంచి పాత్రలను పోషించి తనకు తానే సాటిగా తనకు తానే మేటిగా గుర్తింపు పొంది ఎన్నో ప్రధాన పాత్రలను వహించి వెలమ జాతి కీర్తి పతాకాన్ని దేశవ్యాప్తంగా ఎగురవేసిన మహా నటుడు రావు గోపాలరావు. కళా ప్రపూర్ణ రావు గోపాలరావు

P.T,O.

VELAMA SAMACHAR



రావు గోపాల్ రావు గారి భార్య కమల కుమారి, తనయుడు రావు రమేష్ మరియు కోడలు

గారు 1937 జనవరి 14వ తేదిన కాకినాడ సమీపంలోని గంగనపల్లిలో జన్మించారు. శ్రీ రావు గోపాలరావు 1986 నుంచి 1992 సం.ల్లో రాజ్యసభ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన నట జీవితం ముత్యాల ముగ్గు చిత్రంలోని కొంపలు కూల్చే కాంట్రాక్టర్ వేషంతో గొప్ప మలుపు తిరిగింది. అప్పట్లో ఆ చిత్రంలో ఆయన డైలాగులు మారుమ్రోగిపోయాయి. ఆడియో క్యాసెట్స్, రికార్డుల అమ్మకాలలో రికార్డులు సృష్టించాయి. వేటగాడు చిత్రంలో యాస పాత్ర, పెద్ద పెద్ద డైలాగ్స్‌తో రావుగోపాలరావు జన హృదయాలను కదిలించారు. గోపాలరావుగారి అమ్మాయి చిత్రంలో వయసు మళ్ళినా వయసులో వున్నట్లు కనిపించే పాత్రలో, అలాగే మావూళ్ళో మహాశివుడు, స్టేషన్ మాస్టర్, వింత దొంగలు, రావుగోపాలరావు, మనవూరి పాండవులు, ఈనాడు లాంటి చిత్రాలలో ఆయన నట విశ్వరూపం కనిపిస్తుంది. రంగస్థల నటుడుగా భమిడిపాటి రాధాకృష్ణ రచించిన 'కీర్తిశేషులు' నాటకంలోని పాత్రతో ప్రాముఖ్యత సంతరించుకున్న రావు గోపాలరావు కాకినాడలో కొంతకాలం అసోసియేటెడ్ అమెచ్యూర్ డ్రామా కంపెనీ నెలకొల్పి పలు నాటకాలు ప్రదర్శించారు. హరికథ కళాకారిణి అయిన రావు కమల కుమారితో 1966, జనవరి 16న రావుగాపాలరావు గారికి వివాహం జరిగింది. ఒకసారి కాకినాడలో ఆమె హరికథ చెబుతుండగా విని ముగ్ధులై ఆమెతో ప్రేమలో పడ్డారు. తరవాత రాజమహేంద్రవరం లలితా కళానికేతన్ వాళ్ళు ఆహ్వానించిన ఉత్సవాలకు హాజరైనప్పుడు, ఆ సంస్థ సభ్యుల సమక్షంలోనే పెళ్ళి చేసుకున్నారు. ఈమె 73 సంవత్సరాల వయసులో ఏప్రిల్ 6, 2018న హైదరాబాదులో మరణించారు. భమిడిపాటి రాధాకృష్ణ రాసిన కీర్తిశేషులు నాటకంలో మురారి పాత్రలో ఒదిగిపోయి నటించి, అనేకమందిచే ప్రశంసలు అందుకున్నారు. ప్రతాప్ ఆర్ట్స్ సంస్థ నిర్మాత కె. రాఘవ కీర్తిశేషులు నాటకం చూసి రావు గోపాలరావుకు జగత్ కిలాడీలు (1969) సినిమాలో ప్రధాన విలన్‌గా అవకాశం ఇచ్చారు. వేటగాడు సినిమాలో ప్రాసతో కూడిన పెద్దపెద్ద డైలాగులు, వింతైన విలన్‌తో ఆ సినిమాకే ఒక ప్రత్యేకత కట్టబెట్టారు. ముత్యాల ముగ్గులో పాత్రకు భిన్నంగా ఇంటిదొంగ సినిమాలో కంటనీరు పెట్టించే పాత్రను పోషించి మెప్పించారు. రావు గోపాలరావు సాంఘికాల్లోనే కాదు పౌరాణిక, జానపద,

VELAMA SAMACHAR

P.T,O.

చారిత్రకాల్లోనూ తనదైన బాణీ పలికించారు. తెరపై ఎన్నో ప్రతి నాయక పాత్రలకు ప్రాణప్రతిష్ఠ చేసిన రావు గోపాలరావు గారు నిజజీవితంలో ఎంతో సౌమ్యులు. రావు గోపాలరావు గారు రాజ్యసభ సభ్యునిగానూ ఉంటూ ఎన్నో మరపురాని పాత్రలు పోషించారు. రావు గోపాలరావు గారి నటవారసునిగా రావు రమేష్ ఈ తరం వారిని తనదైన నటనతో అలరిస్తున్నారు. తెలుగు ప్రతినాయకుల్లో నటవిరాట్‌గా జనం మదిలో నిలచిపోయారు రావు గోపాలరావు. ఆయన స్థానం వేరెవ్వరూ భర్తీ చేయలేరనేది అతిశయోక్తి కాదు. నిర్మాతగా గోపాలరావు గారు స్టేషన్ మాస్టర్, లారీ డ్రైవర్, భార్గవ రాముడు, వింత దొంగలు వంటి విజయవంతమైన చిత్రాలు నిర్మించి విజయం సాధించారు. రావు గోపాలరావు గారు నటించిన ఆఖరి చిత్రం ప్రేమ అండ్ కో సినిమా ఆయన చనిపోయిన కొద్దిరోజుల తరవాత విడుదలైంది. గోపాలరావు 125 సినిమాలకు పైగా నటించారు. ఇతనికి 1990 సంవత్సరంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం కళాప్రపూర్ణ (గౌరవ డాక్టరేట్) ప్రదానం చేసింది. అనేక నాటక సంస్థలు గోపాలరావుకు నటవిరాట్ బిరుదును ప్రదానం చేశాయి. సితార, నంది అవార్డులు, చిత్తూరు నాగయ్య (1987) పేరుతో ఇచ్చే బహుమతులు అందుకున్నారు. గోపాలరావు గారికి ముగ్గురు సంతానం. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. కుమారుడు రావు రమేష్ కూడా మంచి నటుడుగా పేరు తెచ్చుకున్నారు. మగధీర, కొత్త బంగారు లోకం, గమ్యం వంటి చిత్రాలతో మంచి గుర్తింపు పొందారు. గోపాలరావు గారు రంగస్థల నటుడుగా రాణిస్తూనే, సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొనేవారు. జయప్రకాష్ నారాయణ స్ఫూర్తితో సోషలిస్టు పార్టీలో చేరి సామజిక సేవచేశారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో కమిటీ సభ్యునిగా పనిచేశారు. 1984-85 మధ్య ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. 1986-92 మధ్య కాలంలో రాజ్యసభ సభ్యునిగా వున్నారు. వీరు 1994, ఆగస్టు 13న పరమపదించారు.


- బి.జి నాయుడు, ఎడిటర్

వెలమ సమాచార్ / శ్రీ వెలమ విజయం

9246670571, 9298052443



VELAMA MATRIMONY

VML

వెలమ వివాహ వేదిక

వెలమ వివాహ వేదిక

27 సంవత్సరాల అనుభవంతో వేలాది వివాహాలు కుదిర్చిన అగ్రగామి వెలమ వివాహ సమాచార వేదిక

(విశాఖ మ్యారేజ్ లైన్స్)

సీతంపేట, విశాఖపట్నం - 16, వెంగళరావునగర్, హైదరాబాద్ - 38

Vizag 0891-2597347, 9246670571 9298052443, 8341376011

Hyd - 040-40156976, 9848190571 9951762380, 9246674571

Visit: Website or App. velamamatrimony.net

E-mai: velamamatrimony9@gmail.com,